# చివరికి కన్నీళ్లే..



**వనపర్తి, నవభూమి:** మూడు తడులిస్తేనే ఆశలు..వనపర్తి జిల్లా పరిధిలోని జూరాల ప్రధాన ఎడమ కాల్వ కింద సాగైన వరి పంటలు ప్రమాదపుటంచున ఉన్నాయి. ఇంకా మూడు తడులు నీటి విడుదల జరిగితే వంద శాతం, రెండు త డులు నీటిని విడుదల చేస్తే 80 శాతం పంటలు చేతికి వచ్చే అవకాశముందని అన్నదాతలు అంచనా వేస్తున్నారు. లేదంటే భారీగా జూరాల ఆయకట్టు కింద వేసిన వరి పంటలే ఎండి పోవడానికి సిద్ధంగా ఉన్నాయి.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో నీటిశాతం ఆశాజనకంగా లేదు. ఎగువ నుంచి ఆశించినంత నీరు జూరాలకు రాకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. మంత్రుల బృందం కర్నాట కు వెళ్లినప్పుడు చెప్పిన 4 టీఎంసీల నీటి విడుదలైనా చేసి ఉంటే ఈ దుస్థితి ఉండేది కాదు. కేవలం ప్రచారం కోసం అన్నట్లుగా వెళ్లి వచ్చారే తప్పా నీటివిడుదల చేయిచండంలో పూర్తిగా కాంగ్రెస్ సర్కార్ విఫలమైంది. అరకొరగా ఒక టీఎంసీ నీరు వచ్చిందని చె బుతున్నా ఏమూలకు సరిపోవడం లేదు. ఈ పరిస్థితి వల్లనే ఇప్పుడు జూరాల ఆయకట్టు రైతులు అవస్థలు పడుతున్నారు.ప్రమాదంలో 5వేల ఎకరాలు..జూరాల ప్రాజెక్టు పరిధిలోని ఎడమ కాల్వ కింద 5వేల ఎకరాల వరి చేలు నీరందక ప్రమాదంలో పడుతున్నాయి. రామన్‌పాడ్ రిజర్వాయర్ నుంచి విడుదల చేయాల్సిన నీటిని పూర్తిగా నిలిపి వేయడంతో ఆయకట్టు భూములకు నీరందని పరిస్థితి ఏర్పడింది. పె బ్బేరు మండలం వైశాగాపురం, రామాపురం, కొత్తూరు, పామాపురం, రంగాపురం, బున్యాదిపురం పరిధిలోని జూరాల ఆయకట్టు భూములకు నీరందక పోవడంతో చేతికందే దశలో ఇరకాటంలో పడ్డాయి. కనీసం రెండు తడులైనా విడుదల చేస్తే తప్పా ఈ పం టలు చేతికి రావు. ఇందుకు రైతులు చేయని ప్రయత్నమంటూ లే దు. పెద్దరోగమొస్తే.. కనిపించిన దేవుడికి మొక్కినట్లుగా జిల్లాలో ఎక్కడైనా మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటిస్తున్నారంటే రైతులు ప రుగులు తీసి నీటి విడుదల చేయించాలని మొరపెట్టుకున్నారు.ప్రజా భవన్‌కు వెళ్లి వినతులు..లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన తమ పంట పొలాలు ప్రమాదంలో పడుతున్నాయని తెలిసి రైతులు వినతుల బాట పట్టారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి నుం చి హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాదర్బార్ వరకు వెళ్లి రైతులు వినతులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన రైతులు అటు నుంచి రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారిని కలిసి సాగునీటి విడుదలకు మొర పెట్టుకుంటున్నారంటే సాగునీటి దీనస్థితి అర్థమవుతుంది.అయినా.. ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. పరిస్థితి చేయిదాటి పోతుంటే చూడలేని రైతులు కొన్ని చోట్ల ష్వెటర్స్‌ను బలవంతంగా తీసి నీటిని తీసుకెళ్తున్నారు. మంగళవారం ప్ర జాభవన్‌కు వెళ్లి రాష్ట్ర కార్యదర్శిని కలిసి రైతులు రెండు తడుల వర కు నీటిని విడుదల చేయక పోతే తాము తీవ్రంగా నష్టపోతామని మొరపెట్టుకున్నారు. కర్ణాటక అధికారులతో మాట్లాడి నీటి విడుదల చేయిస్తామని కార్యదర్శి చెప్పినా ఇప్పటి వరకు స్థానిక ఇరిగేషన్ అధికారులు స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు.మంత్రులు, ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్తే..సాగునీటి విడుదలకు మంత్రులు,ఎమ్మెల్యేల దగ్గరకు రైతులు గంపెడాశతో పరుగులు తీస్తున్నారు. తీరా అక్కడికి వెళ్లిన అనంతరం రైతులకు చుక్కెదురవుతుంది. ఎందుకు పంటలు వేశారని, ముందే నీళ్లు రావని అధికారులు చెప్పడం జరిగిందని.. ఇప్పుడు నీళ్లు కావాలంటే ఎక్కడి నుంచి తెచ్చేదంటూ చెబుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతుల ఒత్తిడిమేరకు బలవంతంగా ఓ ఫోన్ చేసినా అది ఏమాత్రం ఫలప్రయోగం కావడం లేదు. చివరకు రైతుల కంట పడకుండానే జారుకోవాలనే ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, మంత్రులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈనెల రోజులు సాగునీటి తాకిడి ఉందని, రైతులకు ఎలాంటి సమాధానం చెప్పినా ప్రయోజనం ఉండదని గ్రహించిన ప్రజాప్రతినిధులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రామన్‌పాడ్ రిజర్వాయర్‌లో నీటిమట్టం ఆశాజనకంగా ఉందని, కనీసం ఒక్క తడికైనా నీటి విడుదల చేయించండి మహాప్రభో అంటే ఏ ఒక్కరు రైతుల కోసం ప్రయత్నించడం లేదని వాపోతున్నారు.క్షేత్రస్థాయిలో కనిపించని ఇరిగేషన్ అధికారులు ఎక్కడికక్కడ జూరాల ఆయకట్టు పొలాలే ఎండిపోయే దశలో ఉండగా ఇరిగేషన్ అధికారుల జాడ మాత్రం కనిపించడం లేదు. ఏఈల నుంచి ఎస్ఈల వరకు హైదరాబాద్ నుంచి ఆపరేషన్ చేస్తున్నారన్న విమర్శలు వెలువడుతున్నాయి. వారంలో రెండు రోజులు ఇక్కడ కనిపించినట్లు చేసినా.. మళ్లీ ఆఫీసు పనంటూ హైదరాబాద్‌లోనే మకాం పెడుతున్నట్లు రైతులు గోసపడుతున్నారు. ఇంత దయనీయమైన పరిస్థితిలో రైతులు కాకవికలమవుతుంటే క్షేత్రస్థాయిలో పరిశీలన.. పర్యవేక్షణ చేయాల్సిన సాగునీటి అధికారులు రైతులకు కనిపించకుండా తిరగడం విచారకరం. అటు ప్రజా ప్రతినిధులు, ఇటు ఇరిగేషన్ అధికారులు ఎవరికి వారు అన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో యాసంగిలో పంటలు సాగు చేసిన రైతులు దిక్కులేనివారైనట్లు కనిపిస్తుంది. మొన్నటిదాకా బోరు, బావుల కిందనే యాసంగి పంటలు ఎండిపోతున్నాయని భావించిన క్రమంలో ఇప్పుడు జూరాల ఆయకట్టు కింద కూడా ఇలాంటి పరిస్థితి రావడం ఆందోళన కల్గిస్తుంది.ప్రభుత్వమే పంటలు కాపాడాలి..నేను 50 ఎకరాల వరకు వరి శిస్తు చేసిన. కాల్వ నీరే ఆధారం. ఒక్క బోరుకానీ, బావి కానీ లేదు. కాల్వ నీళ్లు రాకుంటే మొత్తం ఎండిపోతుంది. ఇంకా మూడు తడులు కావాలి. లేకుంటే నా చేను చేతికి రాదు. రైతుల పరిస్థితిని అధికారులు, ఎమ్మెల్యేలు అర్థం చేసుకోవాలి. ఇంత ఘోరమైన పరిస్థితులుంటే.. మా పొలాలను ఎవరు చూడడం లేదు. కాల్వల కింద పంట పొలాలు ఎలా ఉన్నాయో చూడడానికి ఎవరు రావడం లేదు. చివరకు రైతులనే వాళ్ల దగ్గరకు తిప్పుకుంటున్నారు. ఎంత చెప్పినా చూద్దాం చేద్ధాం అంటున్నారు. కానీ, నీరు రావడం లేదు. రామన్‌పాడ్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల చేయించి మా పంటలను కాపాడండి. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వం మా పంటలను కాపాడాలి.




నవభూమి

పాలమూరు

అనుబంధం

08 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## విలీన గ్రామాలలో కూలీలకు పని

# కల్పించాలని ధర్నా



**దేవరకద్ర నవభూమి:** దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీని ప్రభుత్వం గత రెండు నెలల రోజుల కిందట మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. దీంతో దేవరకద్ర మున్సిపాలిటీలో విలీనమైన వివిధ గ్రామాల ఉపాధి కూలీలు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల జిల్లా కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ ప్రభుత్వం దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేసే సమయంలో ఎవరి అభిప్రాయం తీసుకుని మున్సిపాలిటీలో విలీనం చేశారని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో విలీనమైన దేవరకద్ర, చౌదర్ పల్లి, బలుసుపల్లి, పెద్ద గోపులాపూర్, మీనుగోనిపల్లి గ్రామాలలో ఈనెల ఒకటో తారీకు నుంచి ఉపాధి పనులు నిలిపివేయడంతో పస్తులు ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు మున్సిపాలిటీలో విలీనం చేసే గ్రామాలలో ఉపాధి కూలీల అభిప్రాయాలు తెలుసుకొని విలీనం చేస్తే బాగుండేదన్నారు. ఆ విధంగా చేయకుండా విలీనం చేయడంతో ప్రస్తుతం ఉపాధి పనులు చేసుకుంటున్నా కూలీల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపాలిలో విలీనం చేసిన గ్రామాలలో ఉపాధి కల్పించాలని ధర్నా చేశారు. ఈ మేరకు ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఉపాధి కూలీలు వినతి పత్రం అందజేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



## నిరుపేదల ఆత్మగౌరవ పథకమే సన్నబియ్యం : కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మక్తల్, నవభూమి:** రాష్ట్రంలో నిరుపేదల ఆత్మగౌరవ పథకమే సన్నబియ్యం పథకం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నర్వ మండలం లంకల గ్రామంలో సోమవారం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సన్న బియ్యం పథకం ఎంతో గొప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.రేషన్ కార్డు దారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ప్రజలకు సన్న బియ్యం పథకం సైతం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతి ఒక్కరు ఇట్టి పథకం లో వచ్చే బియ్యాన్ని అమ్ముకోకుండగా తామే వాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, నర్వ మండల ప్రత్యేక అధికారి హర్యానాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**ఊట్కూర్, నవభూమి:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని అమీన్‌పూర్, పగిడమర్రి గ్రామాల్లో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇవ్వక పోయినప్పటికీ పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ నిరంతరంగా కొనసాగుతుందని, ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో తాసిల్దార్ రవి, మాజీ పిఎసిసిఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్య ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లింగం, భీమ కవి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

**బిజినేపల్లి,నవభూమి:** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాల అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. సోమవారం బిజినపల్లి మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్మికులకు చట్టాలు పకడ్బందీగ ఇంతవరకు అమలు కావడం లేదని విమర్శించారు.కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న నాగర్ కర్నూల్ జిల్లా 2వ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ జిల్లా కన్వీనర్ చిన్నపాగ శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు, గొర్ల సత్యం, బిజినపల్లి మండల భవన నిర్మాణ నాయకులు టిశ్యామ్, బి.శివ, సుదర్శన్, డిహనుమంతు, శ్రీను, తదితర మేస్త్రీలు పాల్గొన్నారు.

### తిప్రాస్‌పల్లిలో ఘనంగా

# బొడ్రాయి ప్రతిష్టాపన

**ఊట్కూర్ నవభూమి:** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామంలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం 6 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బొడ్రాయిని ప్రతిష్టించారు. గ్రామ పెద్దల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్టాపన, హెూమం, బొడ్రాయి ఊరేగింపు, అభిషేకం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఊరేగింపుగా వెళ్లి స్థానిక దళిత కాలనీ, బీసీ వాడలో ప్రతిష్టించిన బొడ్రాయి దేవతమూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ సుమంగళ, మాజీ జెడ్పిటిసి అశోక్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజ కార్యక్రమంలో పాల్గొని విగ్రహ మూర్తులను దర్శించుకున్నారు. గ్రామ సీమల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందన్నారు.



ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాగునీరు, మౌలిక సమస్యలతో సతమతమవుతున్నారని, ఉపాధి లేక ప్రజలు వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కులమత భేదాలకు అతీతంగా గ్రామస్తులు కలిసికట్టుగా బొడ్రాయి ఉత్సవాన్ని జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమంగళ, మాజీ జెడ్పిటిసి సభ్యులు అశోక్ కుమార్ గౌడ్, అరవింద్ కుమార్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సురేష్, శివారెడ్డి, గంగాధర్ చారి, శేఖర్ గౌడ్, ఉబేదుర్ రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**దామరగిద్ద, నవభూమి:** మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంతో పాటు, ఊట్కూర్ మండలంలోని పులిమామిడి, నిడుగుర్తి గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదల కోసమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో ర మేష్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులున్నారు.అదేవిధంగా, పేట మండలం బొమ్మన్‌పాడ్, అమ్మిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, చిన్నజట్రం, లక్ష్మీపూర్, బోయిన్‌పల్లి గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని మార్కెట్ చైర్మన్ రాంపురం సదాశివారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దొడ్డుబియ్యం తినలేక అమ్ముకునే పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కోట్ల రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.గౌస్, రాంచందర్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, విష్ణు, అశోక్, నగేశ్, వెంకటయ్య, మల్లేష్, రాములు, నరసింహ తదితరులున్నారు.ఫ్లెక్సీలో మోదీ ఫొటో పెట్టాలి..సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్వాగత ఫ్లెక్సీలో ప్రధాని నరేంద్రమోదీ ఫొటో పెట్టాలని మండలంలోని బోయిన్‌పల్లిలో బీజేపీ కార్యకర్తలు వాదనకు దిగారు. సన్నబియ్యం పంపిణీకి వచ్చిన నాయకులతో కార్యకర్తలు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీలో కేంద్రం వాటా సైతం ఉందని.. ప్రభుత్వ కార్యక్రమం కావడంతో ప్రధాని మోదీ ఫొటోను ఫ్లెక్సీలో లేకపోవడంపై తప్పుపట్టారు. గ్రామస్థులు సర్దిచెప్పడంతో కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి, వెళ్లిపోయారు.అదేవిధంగా, మాగనూరు మండలం వర్కూ రు గ్రామంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ప్రారంభించి, మాట్లాడారు. సన్న బియ్యాన్ని ప్రతీ లబ్ధిదారుడు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిప్పయ్య, మారెప్ప, డీలర్ నరసింహ, వివిధ పార్టీల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.మరికల్ మండలంలోని పసుపుల, పెద్దచింతకుంట గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీని సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సూర్యమోహన్‌రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. పసుపుల ఎంపీటీసీ మాజీ సభ్యురాలు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ మాధవి రాజు, వీరన్న, రామన్‌గౌడ్, హరీష్, రామకృష్ణ, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.కొత్తపల్లి మండలం భూనీడు గ్రామంలో శనివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొట్ల మహేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, అంజిరెడ్డి, ప్రశాంత్, రాఘవులు, బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శివరెడ్డి, రవి, గ్రామ స్థులు పాల్గొన్నారు.దామరగిద్ద మండలం కానుకుర్తిలో శనివారం సన్న బియ్యం పంపిణీని ఎంపీటీసీ మాజీ సభ్య డు మొనపురం బస్వరాజు ప్రారంభించి, మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మక్తల్‌లో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, నవభూమి:** పేదల పెళ్లిళ్లకు, పుస్తెమట్టెలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని, పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కొత్త సూగయ్య- రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 27వ వార్షిక అంబలి కేంద్రాన్ని మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 26 సంవత్సరాల నుంచి అంబలి కేంద్రాన్ని కొత్త సూగయ్య- రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కొత్త సూర్యనారాయణగుప్తా 5 లక్షల రూపాయల చెక్కును విగ్రహాల కోసం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్, నేతలు లక్ష్మారెడ్డి, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి , గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీం పటేల్, పి.రంజిత్ రెడ్డి ,శుభోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి : మాస్ లైన్ నేతల పిలుపు

**అమరచింత, నవభూమి:** దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు రాజు, రాజన్న, సామేలు అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ నెల 8న కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ కేంద్ర పార్టీ పిలుపుమేరకు దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలను చేపడుతామన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యేటా కోటి ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ నిర్మూలన చేపడతామని, అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పేద ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించారు. అధికారం చేపట్టిన అనంతరం రైతులను ఇబ్బందులు పెట్టేలా కార్పొరేట్ శక్తులకు మద్దతు పలికేలా రైతు చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమంలో భాగంగా 8వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నిరసన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను వారు విడుదల చేశారు.



# కమనీయం..
# సీతారాముల కల్యాణం



**దామరగిద్ద, నవభూమి:** నారా యణపేట జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. భక్తు లు శ్రీరామ నామస్మరణలతో స్మరించారు. నారా యణపేట మూల హనుమాన్ మందిరంలో ఆలయ అర్చకుడు శ్రీపతి, భక్త బృందం ఆధ్వ ర్యంలో జోషి రఘుప్రేమచారి, విద్వాన్ హరీశ్ ఆచార్య రాములోరి కల్యాణం నిర్వహించగా కా ర్యక్రమాన్ని భక్తులు తిలకించారు. హాజరైన భ క్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చే పట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్ర మాలు పలువురిని అలరించాయి. మూల హ నుమాన్ భక్త బృందం శంకర్, రాజు, కొనంగేరి హన్మంతు, గందె రవికాంత్, గోపాల్‌రెడ్డి, వెంక టేష్, అనిల్, రవిగౌడ్, సంతోష్‌కుమార్, మురళీ భట్టడ్, పవన్‌లాహొటి, డిపో మేనేజర్ లావణ్య, రవితేజ, రాఘవేంద్ర తదితరులున్నారు. అలాగే బ్రాహ్మణ్‌వాడి రామాలయంలో డోలారోహణం జరిగింది. సంత్‌మత్ రామాలయంలో యజ్ఞ నారాయణ పురోహిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూ జలు జరిగాయి. అనంతసేన ఆలయంలో అర్చ కుడు శ్రీపాద్ అధ్వర్యంలో విశేష పూజ కార్యక్ర మాలతో పాటు, సీతారాముల కల్యాణ వేదు కలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శక్తి పీఠంలో స్వామి శాంతానంద్ నేతృత్వంలో సీతా రాముల కల్యాణ వేడుకలను అత్యంత శోభా యమానంగా జరిపించారు. టీవీ సీరియల్ నటులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి వే డుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా ఆల యాల వద్ద భక్తులకు అన్నదానం చేపట్టారు. భారీ బైక్ ర్యాలీ శ్రీరామనవమి సందర్భంగా బుధవారం వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పళ్ల హను మాన్ మందిరం వద్ద స్వామివారికి ఎస్పీ యో గేష్‌గౌతమ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూ రావు నామాజీ, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు డా క్టర్ రాంబాబు ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం భారీ బైక్ ర్యాలీ పురవీధుల గుండా రా మాలయం వరకు నిర్వహించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి శివ కుమార్, పట్టణ అధ్యక్షుడు మురళీభట్టడ్, ప్రవీణ్, వడ్ల శ్రావ ణ్, వెంకటేష్, బిల్డర్ వెంకట్రాములు, గోపాల్‌యా దవ్ తదితరులున్నారు. అదేవిధంగా, ధన్వాడలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్ర హ్మోత్సవాల్లో భాగంగా సీతా రాముల కల్యాణం అంగరంగ వైభవంగా కొనసాగింది. కల్యాణో త్సవానికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. డాక్టర్ రాంమోహన్, డాక్టర్ మీనాక్షి దంపతులు, కెంచె నారాయణ, సుంకు లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్నారు. మరికల్ మండల కేంద్రంలోని మాధవరం రహదారిపైనున్న ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన సీతారాముల కల్యాణో త్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమ ర్పించారు. అర్చకుడు నాగరాజుశర్మ వేద మం త్రోచ్ఛరణలతో ఎమ్మెల్యే దంపతులతో స్వామివా రి కల్యాణం నిర్వహించారు. తీలేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే.ప్రశాంత్ కుమార్‌రెడ్డి దంపతులు స్వామివారి కల్యాణం జరిపించారు. పేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి, రామ దేవునిగుట్ట, తిర్మలాపూర్, తిర్మల్‌దేవునిపల్లిలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎ మ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి దంపతులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అప్పిరెడ్డిపల్లి రామదేవుని గుట్టపై యువకుల అడుగుల భజన చూపరులను ఆకట్టుకుంది. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోయిన్‌పల్లిలో కల్యాణోత్సవం నిర్వహించి సాయంత్రం పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. కోస్గి పట్టణంలోని రామాలయంలో సీతా రాముల కల్యాణం వైభవంగా సాగింది. మండ లంలోని గ్రామాల్లో కూడా సీతారాముల కల్యా ణం చూడముచ్చటగా సాగింది. మద్దూర్ మండలం చింతల్‌దిన్నెలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. అలాగే వివి???ధ గ్రామా ల్లో జరిగిన వేడుకల్లో పలు పార్టీల మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండలం భూనీడు ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పూజారులు రా మాచారి, మోనయ్యచారిలు స్వామివారి కల్యా ణాన్ని నిర్వహించారు. ముద్దెలి రమాకాంత్‌రెడ్డి (ఆర్మీ), నింగనోల్ల కుర్మంత్‌రెడ్డి కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మక్తల్ పట్టణంలోని రాంలీలా మైదానంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అం తకు ముందు పడమటి ఆంజ నేయస్వామి ఆలయం నుంచి సీతారాముల విగ్రహాలు, తలంబ్రాలను ఎమ్మెల్యే వాకి టి శ్రీహరి భాజాభజంత్రీల నడుమ రాంలీల మైదానానికి తీసుకువచ్చారు. బీకేఆర్ ఫౌండే షన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారె డ్డి తన స్వంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని వినాయక్‌నగర్ చక్కెర ఆంజ నేయస్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి నాయకులు ల క్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయ కుడు కొండయ్య, బీఆర్ఎస్ నాయకులు రా జుల ఆశిరెడ్డి, కట్టసురేష్‌కుమార్‌గుప్తా, గణే ష్‌కుమార్, బోయ రవికుమార్ కల్లూరి గో వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. మక్తల్ మండలం సంగంబండలో బీకే ఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హా జరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాగనూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. మాగనూరులో ఉత్సవ కమి టీ సభ్యులు అశోక్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, చక్ర పాణిరెడ్డి, కృష్ణయ్య, ప్రహ్లాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, వాకిటి శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, ఉజ్జల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. కోస్గి మండలంతో పాటు, గుండుమాల్ మం డల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో రాములోరి కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం, వడపప్పు పంచిపెట్టి, భోజనాలు వడ్డించారు. దామరగిద్ద మండల కేంద్రంలోని రామాల యంలో నిర్వహించిన వేడుకల్లో డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి, బీజేపీ జి ల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, భీష్మరాజ్ ఫౌండే షన్ చైర్మన్ డా.రాజ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు నాయకులు బాల్‌రెడ్డి తదితరులున్నారు.

## రజతోత్సవానికి లక్షలాదిగా తరలివెళ్దాం



**కొల్లాపూర్, నవభూమి:** వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కొల్లాపూర్ నుంచి బీఆర్ఎస్ సైనికులు లక్షలాదిగా తలలి వెళ్దామని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ పట్టణ, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో కొల్లాపూర్ పట్టణ, మండల ముఖ్యనేతలతో బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కొల్లాపూర్ నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

**రేవల్లి, నవభూమి:** తల్పునూర్ గ్రామానికి చెందిన ఎల్కాల బాలరాజు(59) శనివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలో బయటికి వెళ్లి వస్తానని తన కుమారుడికి చెప్పి వెళ్లాడు. రాత్రయినా తిరిగి ఇంటికి రాలేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. బారాజు చేపలవేటకు వెళ్లి ఉంటాడని అనుమానంతో చిట్టెమ్మ చెరువు వద్దకు వెళ్లి చూడగా, శవమై కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని రేవల్లి ప్రభుత్వ దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి తమ్ముడు తిరుపతయ్య ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము పేర్కొన్నారు.

## సన్న బియ్యం కాదు.. ఎన్నికల హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అమరచింత, నవభూమి:** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు రేషన్ కార్డులపై అందిస్తున్న సన్న బియ్యం (%ఖీఱఅవ =ఱఎవ%) పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటే ఎక్కువగా ఉందని కృష్ణంపల్లి మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించి మాట్లాడుతూ.. 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఇచ్చే సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉన్న మాట మరచి, ఎన్నికల హామీల్లో లేని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన మహిళలకు రూ. 2500, విద్యార్థులకు స్కూటీలు, వృద్ధులు, వికలాంగులకు, వివిధ వర్గాలకు నెలనెలా అందిస్తున్న ఆసరా పెన్షన్లను రూ. 4 వేలు, రూ. 6 వేలకు పెంచి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్వ హరీశ్, కురుమన్న, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



### ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

# దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్

- చలో గిరిజన సంక్షేమ భవన్‌కు పోనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు
- పెండింగ్‌లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ సబ్సిడీ రుణాలు తక్షణమే విడుదల చేయాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ డిమాండ్

**కడ్తాల్, ఏప్రిల్ 7, నవభూమి:–** లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019–21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019–21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

**నారాయణపేట, నవభూమి:** కార్మికుల హక్కుల కోసం విరోచితంగా పోరాడాలని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పిలుపు నిచ్చారు. శనివారం నారాయణపేట మెట్రో గార్డెన్‌లో జరిగిన తెలంగాణ ప్రగతిశీల గ్రా మ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన నిర్వ హించిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచా యతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర రెండవ మహాసభల్లో మాట్లాడుతూ చరిత్రలో కార్మికులు పోరాడ కుండా ఏ హక్కులు సా ధించలేదని అ న్నారు. కార్మికులు గత సంవత్సరంలో తమ హ క్కుల కోసం సమ్మె చేస్తే సమ్మె దగ్గరికి నాటి ప్రతిపక్ష, నేటి అధికార కాంగ్రెస్ మేం అధికారంలోకి వచ్చిన మరుక్షణం మిమ్మల్ని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి రెండు అసెంబ్లీ సమావేశాలు ముగిసినా కార్మికు ల గురించి మాట్లాడలేదన్నారు. ఇది మోస మే కదా అన్నార?్న. ధనవంతులు తినే సన్న బియాన్ని ప్రతి పేదోడికి ఇచ్చి మంచి బోజ నం చేయమంటున్న సీఎం రేవంత్‌రెడి ముందు సన్నబియ్యం ఉచిత ప?థకాలు తమకు అవసరం లేదని, కనీస వేతనాలు అమలు చేసి పీఎఫ్, ఈఎస్ఐ అమలు



చేయండి అని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ కార్మికుల కాళ్లు కడిగారు.. కానీ ఒకపక్క లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల కు కనీసం యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును హరించారని ఆరోపిం చారు. స మస్యల పరిష్కారానికి కార్మికులు సంఘటి తంగా పోరాడాలన్నారు. టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హన్మేష్, అరుణ్‌కు మార్, కిరణ్, బి.నర్సిములు, కాశినాథ్, రాము, వెంకట్రాములు, సాంబశివుడు, కుర్మ య్య, గణేష్, చంద్రం, కృష్ణ, వెంకట్, ముత్తయ్య, గోపాల్‌రావు, అప్పారావు, రాందాజ్ తదితరు లున్నారు. అనంతరం కార్మికుల ప్రదర్శన ర్యాలీ పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్తబస్టాండ్, నర్సిరెడ్డి చౌరస్తా వరకు కొనసాగింది.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**తిమ్మాజిపేట, నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ సత్యనారాయణ శెట్టి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులకు ట్వినింగ్ కార్యక్రమంలో ద్వారా ఉన్నత పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య ప్రమాణాలు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి నైపుణ్యం కల అత్యున్నతమైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థుల్లో జీవన ప్రమాణాలు పెంపొందించుట, సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దామని ఎంఈఓ తెలిపారు. సామాజిక స్పృహ కేవలం ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, రఘు, రాంబాబు, మనోహర్, లక్ష్మయ్య, శ్రీదేవి, కార్తీక్, సునిత, సీఆర్‌పీలు వెంకటయ్య, పరశురాములు, సురేష్, రమేశ్, లక్ష్మీనారాయణ, సుధాకర్ గౌడ్, జంగయ్య, పరంధాములు, అమరసింహారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

